

14వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న

## ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

**మున్సిపల్ చైర్మన్ వీరన్న**

డోర్నకల్, నవంబర్ 2: సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ నేతృత్వంలో నియోజకవర్గంలో ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో కౌన్సిలర్ పర్విన్ సుల్తానాతో కలిసి ఇంటింటికీ మ్యానిఫెస్టో వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని, ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషి చేశారని, మ్యానిఫెస్టోతో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందనున్నట్లు వివరించారు. మున్సిపాలిటీలోని 13వ వార్డులో కౌన్సిలర్ పోటు జనార్దన్ ఎన్నికల ప్రచారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సలీం, ఉదయ్ రాజ్, శ్రీను, వెంకటమ్మ, భారతి, సుగంధ, శ్యామ్, సుధాకర్, స్వామి, లక్ష్మణ్, శంకర్, శివ పాల్గొన్నారు.

- ఇంటింటా ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- కురవి వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

# రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

కురవి, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పార్టీ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తొలుత భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు, ఆదరణ ఉంటుందని, అభివృద్ధి,



ఆలయంలో పూజలు చేస్తున్న పార్టీ శ్రేణులు



ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

సంక్షేమ పథకాలు అందించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మరోసారి గెలిపించుకుంటామన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలను ప్రజలు నమ్మొద్దని, అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌ను కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొణతం కవిత, నూతక్కి నర్సింహరావు, ఉప సర్పంచ్ సంగెం భారత్, ఆలయ మాజీ చైర్మన్ రాజునాయక్, పార్టీ గ్రామ అధ్యక్షుడు కొణతం విజయ్, ఇరుగు వెంకన్న, మల్లికార్జున్, వినోద్, శ్రీను, వినోద్, ఉపేందర్, మల్యాల్ యూత్ అధ్యక్షుడు వేమిశెట్టి శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈ రామకృష్ణ

నర్సింహులపేట, నవంబర్ 2: ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి ఉంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు పొందవచ్చని ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ సూచించారు. గురువారం మండలంలోని పడమటిగూడెంలో మిరప తోటలో వచ్చే చీడపీడల నివారణకు రైతులు తీసుకోవాల్సి జాగ్రతలను వివరించారు. 20 లీటర్ల నీటిలో ఆవు మూత్రం 5 లీటర్లు, ఆవు పేడ 5 కేజీలు, పొడి సున్నం-50 గ్రాములు, ఆవు పేడను ఒక గుడ్డలో మూటలాగా కట్టి 20 లీటర్ల నీరున్న తోటిలో 12 గంటలు ఉంచాలి. ఒక లీటర్ నీటిని వేరే పాత్రలో తీసుకొని అందులో 50 గ్రాముల సున్నం కలిపి రాత్రంతా ఉంచాలి. రెండో రోజు ఉదయాన్నే నానబెట్టిన పేడ మూటను చేతితో పిండి, సారాన్ని నీటితో కలపాలి. పేడ నీళ్లున్న తొట్టిలో పొలం గట్టు మట్టిని పోసి కర్రతో కలియ తిప్పాలి. 5 లీటర్ల దేశీ ఆవు మూత్రాన్ని సున్నపు నీటిని పేడ నీరున్న తొట్టిలో పోసి కలిసిపోయే వరకు తిప్పాలి. జీవామృతంలో కావాల్సిన పదార్థాలు ఆవుపేడ 10 కేజీలు, ఆవు మూత్రం 5 నుంచి 10 లీటర్లు, బెల్లం 2కిలోలు, ఏదైనా పప్పుల పిండి 2 కిలోలు, నీరు 200 లీటర్లు, పుట్టమన్ను లేదా పొలం గట్టు మన్ను పిడికెడు తీసుకొని 200 లీటర్ల నీటిలో ఈ పదార్థాలన్నింటిని కలిపి ప్రతిరోజు రెండు లేదా మూడు సార్లు కర్రతో కలియతిప్పాలి. అనంతరం 48 గంటల తర్వాత వాడుకోవచ్చు. ఈ జీవామృతం ఎకరానికి సరిపోతుంది, పంటకు నీరు పారించే సమయంలో నీటితో కలిపి పొలం మొత్తాన్ని జీవామృతం అందేలా చేయాలి. ప్రతి 15 రోజులకు లేదా 30 రోజులకు ఒకసారి జీవామృతాన్ని నీటితో కలిపి అందిస్తే చాలు. దీని ద్వారా భూమిలోని జీవరాశి పెంపొంది నేల ఆరోగ్యవంతమవుతుంది. ఈ భూమి మొక్కలకు సకల పోషకాలు అందిస్తుందని, మంచి దిగుబడి సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో రైతులు రాములు, పాతూరి విజయ పాల్‌రెడ్డి ఉన్నారు.

## రవికి పీహెచ్‌డీ పట్టా



డోర్నకల్, నవంబర్ 2: చాప్లతండాకు చెందిన జేఎన్టీయూలో పనిచేస్తున్న మెకానికల్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుగులోత్ రవి గురువారం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందాడు. హిట్ ఎక్స్ఛేంజర్ పరికారాన్ని రూపొందించి, అందులో నానో ఫ్లూట్స్‌ను వాడి కూలింగ్ రేట్‌ను పెంచుతారు. దీనికి రవికి ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. కొత్తగా నిర్మించిన పరికారం చిన్న, మధ్యతరగతి పరిశ్రమలో లాభదాయకమన్నారు. ప్రస్తుతం ఉపయోగిస్తున్న పాల సీతలీకరణ పద్ధతిలో అయిల్ రిఫైనరీ కంపెనీలో కరెంట్ ఉత్పత్తిలో ఈ పరికరంతో విద్యుత్ ఉపయోగించి, ఆదా చేయవచ్చని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఈ పరికారాన్ని రూపొందించినట్లు తెలిపారు.



ఉయ్యాలవాడలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ మల్లికార్జున్

## బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

**ఎంపీటీసీ మల్లికార్జున్**

డోర్నకల్, నవంబర్ 2: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని ఉయ్యాలవాడ ఎంపీటీసీ నున్న మల్లికార్జున్ అన్నారు. గురువారం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ఎమ్మెల్యే రెడ్యానాయక్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటికీ ఎన్నికల మ్యానిఫెస్టోలోని ప్రతి పథకాన్ని వివరించి ప్రజలను చైతన్యపర్చాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నున్న జయలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి

**సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్**

నర్సింహులపేట, అక్టోబర్ 2: ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడు బీఆర్ఎస్ అభ్యర్థి, డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శంకర్‌గౌడ్ కోరారు. గురువారం ముంగిమడుగు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస వచ్చిన నాయకులు లేనిపోని మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారని, వారిని నమ్మవద్దన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తే మూడోసారి కేసీఆర్ సీఎం చేయాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి చెందాలంటే, పంటలు సస్యశ్యామలంగా ఉండాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రామ్మూర్తి, వీరమల్లు, సారయ్య, వీరన్న, సత్తమ్మ, అహల్య పాల్గొన్నారు.



ముంగిమడుగులో ప్రచారం చేస్తున్న శంకర్‌గౌడ్



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ

దంతాలపల్లి, నవంబర్ 2: మండలంలోని రామానుజపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అక్కిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం అతడి కుటుంబాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అయన వెంట ఎంపీపీ వొలాద్రి ఉమ, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, సర్పంచ్ నాగయ్య, నాయకులు చంద్రమౌళి, రాంనర్సయ్య ఉన్నారు.

# నిఘా నీడలో ఎన్నికల ఏర్పాట్లు

మరిపెడ, నవంబర్ 2: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రచారం తదితర అంశాలపై కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు అప్రమత్తమయ్యారు. పట్టణంలోని వరంగల్-ఖమ్మం, సూర్యాపేట- మహబూబాబాద్ ఎన్‌హెచ్ రాహదారులపై నిత్యం సీసీ కెమెరాలతో కూడిన వాహనంలో ఎన్నికల పరిశీలకులు పర్యటిస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న కార్యక్రమాలపై నిఘా కొనసాగిస్తున్నారు. స్థానిక సీఐ ఎల్ రాజు, ఎస్సై పవన్ నేతృత్వంలో సెంట్రల్ ఫోర్స్‌తో చిల్లంచర్ల, తాళ్లఊకల్, బావోజీగూడెం, మరిపెడలో పోలీస్ అధికారులు కవాతు నిర్వహించారు. నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రచారం చేశారు.



చిల్లంచర్లలో పోలీస్ అధికారుల కవాతు



సీసీ కెమెరాలతో ఎన్నికల పరిశీలన వాహనం